# ప్రత్యామ్నాయాల కోసం అన్వేషణ

కీలక అంశాలు మరియు సూత్రాలు

## పరిచయము

సుస్థిరమైన , సమత్వంతో కూడిన మరియు న్యాయమైన ప్రపంచం దిశగా ప్రయాణం చేసేందుకోసం ఉమ్మడి దృష్టి కోణాలు మరియు దారులు ఉండగలవా?అలాంటి చట్రాలు(ఫ్రేంవర్క్) మరియు భవిష్యత్ ప్రయత్నాలను ప్రస్తుతం వారసత్వంగా వస్తున్న ఆలోచనలు, దృష్టి కోణాలు మరియు సంస్కృతుల పై ఎలా నిర్మించగలము? ప్రపంచాన్ని పర్యావరణ పరంగా పూర్తి నష్టం అంచులకు తోసివేసిన, సామాజిక-ఆర్థిక అసమానతలకు ,నిరాశాల లోతులకు కారణంఅవుతున్న ప్రస్తుత బలమైన ఆర్థిక మరియు రాజకీయ వ్యవస్థలు, మరి వీటి నుండి అలాంటి చట్రాలు ఏ విధంగా వేరుగా ఉండగలవు?సాంప్రదాయ (రైట్ వింగ్) భావజాల విర్భుంభణ మరియు పర్యావరణ నష్టం ద్వారా కలిగిన ఉత్పాతాల వల్ల సామాజిక ఉద్రిక్తతలు మరియు ఘర్షణలు దారుణ స్థితికి చేరుకొన్న ఈ తరుణంలో ఈ చట్రాలు ఆశాకిరణాలను ప్రసరించగలవా?

ఈ నోట్ అలాంటి కొన్ని ఆలోచనా ప్రక్రియలకు బాట వేయడానికి, చర్చలకు మరియు భవిష్య దర్శనానికి తోడ్పాటును అందించే ఒక మార్గాన్ని చూపుతుంది.నేడు అనేక సామాజిక రంగాలలో బలీయంగా ఉన్న అభివృద్ధి మరియు పాలన నమూనాలకు ప్రత్యామ్నాయాలను చూపడం కోసంవివిధ రంగాలలో కృషి చేస్తున్న కొన్ని నెట్వర్క్ గ్రూపులు మరియు వ్యక్తులు కలసిన'వికల్ప సంగం' (Alternative Confluence)' అనే వేదికల ప్రక్రియలను ముందుకు తీసుకోనివెళ్లేందుకు ఈ చిరు పుస్తకం ప్రయత్నిస్తున్నది. (http://kalpavriksh.org/index.php/alternatives/alternative-knowledge-center/353-vikalpsangam-coverage; మరియు Daga 2014,Kothari 2015,thakaekara2015 ను చూడండి). భారత దేశంలోని వివిధ ప్రాంతీయతలను మరియు ఇతివృత్తాలను సమ్మేళనం చేయడమే దీని యొక్క అతి ముఖ్యమైన కార్యక్రమము; అదనంగా భారతదేశం లోని కథలు మరియు దృకోణాలతో ఒక వెబ్సైటు నిర్వహణ(www.vikalpsangam.org or www.alternativesindia.org) , కేస్ స్టడీస్, ఒక మొబైల్ పోస్టర్ ఎక్సిబిషన్ (కల్ప వృక్ష 2015 అనే పేరుతో ముద్రించ బడినది) మరియు జరుగుతున్న కృషిని వీడియో రూపంలో చిత్రీకరించడము కూడా జరుగుతున్నది.

సుస్థిర వ్యవసాయము, సంచార పశుపోషణ, పునరుత్పాదక ఇందనవనరులు,వికేంద్రీకరించబడిన పాలన, సామాజిక ఆరోగ్యము, కళలను పునరుజ్జీవనింప చేయడము, విభిన్న ప్రతిభావంతులను సమ్మిళితం చేసుకొనడము, ప్రత్యామ్నాయ అభ్యాసము(Alternate Learning) మరియు విద్య, మల్టిపుల్ సెక్సువాలిటీస్, కమ్యూనిటీ ఆధారిత పరిరక్షణ,వికేంద్రీకరిమ్పబడిన నీటి యాజమాన్యం, నగరాల సుస్థిరత,జెండర్ మరియు కుల సమానత్వం వంటి అనెక రంగాలలో జరుగుతున్న పద్దతులు ,కృషి ద్వారా వెలుగులోకి వస్తున్న అనుభవాలు మరియు ఆలోచనలను పంచుకోనడానికి ఏర్పాటు కాబడిన వేదికలు-'సంగం' అన్నవి. దేశ ప్రజలు తాము అభ్యసిస్తున్న మరియు సంకల్పిస్తున్న విన్నూత్నమైన ,అద్భుతమైన కృషినిసంగం ద్వారా ఒక చోట కలిసి పంచుకోగలుగుతున్నారు.

ఆచరణాత్మక అనుభవాలతో(practicle experienses) పాటుగా వికల్ప్ సంగం ప్రక్రియ యొక్క మరొక అతి ముఖ్యమైన ఫలితము ఏమిటంటే సమూల పరివర్తనాశీలమైన ప్రత్యామ్నాయాల గురించిన భావనల ఫ్రేమ్ వర్క్ వెలువరించడము. ఈ ఫ్రేమ్ వర్క్ ప్రతి సంగం యొక్క చర్చల ద్వారా నిర్విరామంగా పరిణామం చెందుతూనే ఉన్నది. వివిధ రంగాలకు చెందిన వందాలాది ప్రజలు పైన తెలిపిన అంశాలపరంగా ఫ్రేమ్ వర్క్ పైన విస్తృతంగా చర్చలు జరపారు.( ఒక్కో సంగం సంబంధించి ప్రాంతీయ భాషలలో(హిందీ,మరాఠీ,తమిళ్,తెలుగు)ఆ వివరాలు అందుబాటులో ఉన్నవి). ఈ చర్చలకుమించి ఉన్న మరిన్ని కీలక అంశాలు, అభిప్రాయాలను, సలహా సూచనలను ఈ వ్యాసము వెలుగు లోకి తెస్తుంది. భవిష్యత్తులో మరిన్ని అభిప్రాయాలను, సలహాసూచనలకు ఈ ప్రక్రియలో స్థానము కల్పించడము కోసం భారత దేశపు భవిష్యత్ గురించిన ప్రజల ఆకాంక్షల'ను కూడా వెలుగు లోకి తెస్తుంది.

మనం ఎదొర్కొనే సామాజిక, ఆర్థిక,పర్యావరణ సమస్యలను, లేదా వాటికి గల మూల కారణాలను గురించిన విస్తృతమైన చర్చలను వికల్ప్ సంగం కావాలనే దూరం పెడుతుంది. ఎందుకంటే ఈ నేపథ్యాలను వివిధ వేదికలలో విస్తృతంగా చర్చించడం జరుగుతూనే ఉంటాయని నమ్ముతుంది మరియు సంగం భాగస్వాములందరూ ఈ నేపథ్యం గురించి కనీసం కొంత వరకైనా ఒకేరకమైన అవగాన కలిగి ఉంటారని భావిస్తుంది. సంక్షిప్తంగా చెపాలంటే పర్యావరణ అస్థిరత, అసమానత మరియు అన్యాయము, జీవితాలు –జీవనాధారాలు నష్టం అవడానికి సామాజిక నిర్మాణంలో ఉన్న మూల కారణాలను ఈ ఫ్రేమ్ వర్క్ గుర్తిస్తుంది;ఇంకా కేంద్రీకృతమైన మరియు అంచెలతో(hierarchy) కూడుకొన్న రాజ్య వ్యవస్థలు, పెట్టుబడిదారుల పెత్తనం, పితృస్వామ్యం, కులం వంటి పలు రకాల సాంఘిక& సాంస్కృతిక అసమానతలు, ప్రకృతి నుండి మరియు స్వీయ ఆధ్యాత్మికత (spiritual-self) నుండి దూరం కావడము మరియు విజ్ఞానము & సాంకేతికల పై అప్రజాస్వామిక నియంత్రణలు పై కూడా చర్చిస్తుంది. సంగం ప్రక్రియలో భాగాస్వాములందరూ వీటన్నింటితో ఏకీభవించక పోవచ్చు అయితే సభ్యులుగా మనమందరూ 'సంక్షోభాలు పైన దాదాపు ఒకే భావన కలిగి ఉంటూ' ముందున్న మార్గాలు మరియు భవిష్యత్ ఆశలు పై దృష్టి ఉంచడము జరుతుంది.

ప్రత్యామ్నాయాలు అంటే ఏమిటి ? వాటిని తయారుచేసే మూల అంశాలు ఏవి? వాటి కీలక పరిధులు ఏవి? (అ) వివిధ రంగాలలోని మరియు క్షేత్రాల లోని కొన్ని ప్రత్యామ్నాయాలకు ఉదాహరణలు (ఇ)ఈ విభిన్న ప్రక్రియ ద్వారా ఉదయించిన సూత్రాలు లేదా విలువలు ఏమిటి? (ఈ) ఈ మార్గాల ద్వారా మార్పు సాధించడానికి అవసరమయ్యే వ్యూహాలు మరియు(ఉ) ఇంకా శోధించవలసిన సమస్యలు క్రింద చర్చిన్చబడుతున్నాయి.

<u>ప్రత్యామ్నాయం అంటే ఏమిటి ?</u>

ప్రత్యామ్నాయం అంటే ఏమిటి అన్న శోధన సంగం ప్రక్రియలో నిరంతరం అంతర్లీనంగా జరుగుతూనే ఉంటుంది. పైన అనుకున్న సమస్యలు, వాటి మూల కారణాల నుండి మనల్ని దూరంగా తీసుకువెళ్ళే మార్గాల కోసం వెతుక్కుంటున్నాం అని భావిస్తే, ఫ్రేమ్ వర్క్ ఈ విధంగా చెపుతుంది. " ప్రత్యామ్నాయాలు అనేవి ఆచరణాత్మక కార్యక్రమాలు కావచ్చు , విధానాలు , ప్రక్రియలు, సాంకేతికతలు కావచ్చు మరియు సిద్ధాంతాలు/ఫ్రేంవర్క్లు

కావచ్చు. వాటిని సమూహాలు, ప్రభుత్వాలు,పౌర సంఘాలు,వ్యక్తులు, సోషల్ ఎంట్రప్రైజేస్ మరియు ఇంకెవరైనా అమలు చేస్తారు లేదా ప్రతిపాదనను చేయొచ్చు లేదా వ్యాప్తి చేయొచ్చు . అవి కేవలం గతంలో చేస్తున్న వాటిని కొనసాగించడము, కాలానుగుణంగా కొద్ది మార్పు చేర్పులతో బలపరచడము కావచ్చు లేదా పూర్తిగా కొత్తవి అయి వుండవచ్చు . అయితే ప్రత్యామ్నాయం అనే ఈ పదము ఎప్పుడూ తక్కువ స్థాయి అనో లేక కొత్తవి అనే అర్థం ఇవ్వదని, ప్రస్తుతం బలంగా ఉన్న వ్యవస్థలకు లేదా ప్రధాన స్రవంతికి భిన్నమైనవనిగుర్తుంచుకోవడం చాలా ముఖ్యం" అని చాటి చెపుతున్నవి.

ఒకటి తో ఒకటి ముడిపడిన కీలక అంశాలు లేక రంగాలపై ఆధారపడి ప్రత్యామ్నాయాలు నిర్మించబడి ఉండాలని ఈ ఫ్రేమ్ వర్క్ ప్రతిపాదిస్తుంది:

a. పర్యావరణ సమగ్రత మరియు తట్టుకొని నిలబడగలగడము , ప్రకృతి పరిరక్షణ మరియు ప్రకృతి వైవిధ్యత, జీవావరణ విధుల నిర్వహణ, జీవావరణ పరిధులు (స్థానిక & ప్రపంచ స్థాయిలలో) మరియు మానవులు చేపట్టే ప్రతి పనిలో జీవావరణ నైతికత.
b. సామాజిక శ్రేయస్సు మరియు సామాజిక న్యాయము,భౌతికంగాను , సామాజికంగాను , సాంస్కృతికంగాnను మరియు ఆధ్యాత్మికంగా కూడాను అర్థవంతమైన జీవితాలు,వ్యక్తుల మధ్య, వివిధ మతాల మధ్య మరియు జాతుల మధ్య సామరస్యం, సమానత్వం ; మత విశ్వాసాలు ,జెండర్, కులము,వర్గము,జాతి, సామర్థ్యం లాంటి ఇతర అంశాల ఆధారంగా ఉండే విభజనలు మరియు హెచ్చు తగ్గులను చేరిపివేయడం.
c. ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రజాస్వామ్యం, ప్రతి వ్యక్తి అర్థవంతంగా పాల్గొనే స్థాయిలో నిర్ణయ ప్రక్రియ జరగటం, పై స్థాయిలోని పాలన సంస్థలు క్రింది స్థాయి వారికి జవాబుదారిగా ఉండేలా నిర్యాక వ్యవస్థను నిర్మించడము , ఇవన్నీ అట్టడుగు వర్గాల అవసరాలు మరియు హక్కులకు గౌరవం ఇచ్చేలా ఉండడము.
d. ఆర్థిక స్వామ్యం, ఇందులో స్థానిక సమూహాలు మరియు వ్యక్తులు ఉత్పత్తి సాధనాలపైన , పంపిణీ, లావాదేవీల మీద మరియు మార్కెట్ల మీద నియంత్రణను కలిగి ఉండటము, దీనికై స్థానికత అనే సూత్రం పై ఆధారపడటము మరియు దీని నుండి వ్యాపారం విస్తరించడము; ప్రైవేట్ ఆస్తులను ఉమ్మడి ఆస్తులుగా మార్చడమనే సూత్రం దీనికి కేంద్రంగా ఉంటుంది.
e. సాంస్కృతిక వైవిధ్యత మరియు విజ్ఞానం అందరికీ అందుబాటులో కి రావడము, విజ్ఞానం బహుళరీతిలోనూ, సామరస్యంగా ఉండే విజ్ఞాన వ్యవస్థలు ఉండటం, వివిధ జీవన శైలులు, ఆలోచనలు మరియు సిద్ధాంతాల పట్ల మర్యాద, సృజనాత్మకత & కొత్తరీతి ఆలోచనలకు

పైన తెలిపిన వాటి ఆధారంగా ఫ్రేమ్ వర్క్ ప్రతిపాదించడము ఏమిటంటే “మానవ కార్యక్రమాలకు రాజ్యం లేదా కార్పొరేషన్ కాకుండా ఒక బలమైన, వైరుధ్యత మరియు సామాజికశ్రేయస్సు పరమావధిగా గల వ్యక్తులసమూహమేకేంద్రకంగా ఉండాలి”. ఇలాంటి సమూహాలు వివిధ రకాలుగా అనగా అత్యంత పురాతన గ్రామాల నుండి నగరాలలోని వాడల వరకు, విద్యార్థుల సంఘాల నుండి , ‘వర్చ్యువల్ నెట్వర్క్ ‘ ల వరకు ఏవైనా అయి ఉండవచ్చు అయితే వాటికన్నింటికీ ఉమ్మడి శ్రేయస్సు అన్నదేఆశయంగా ఉండి తీరాలి”.

ప్రత్యామ్నాయాల కోసం చేసే ప్రయత్నాలన్నీ పైన తెలిపిన అంశాలనన్నింటినీ న్యాయం చేయలేవనే విషయాన్ని ఫ్రేమ్ వర్క్ తప్పక గుర్తిస్తుంది. పైన తెలిపిన ఇదింటిలో (5) కనీసం రెండు (2) అంశాలను నేరవేర్చగలిగి మిగిలిన అంశాలకు వ్యతిరేకంగా పనిచేయని, ఆ అంశాలను ఎలా నేరవేర్చగలుగుతామో సూచించే వాటిని‘ప్రత్యామ్నాయాలు’ గా గుర్తించడం ఒక నియమంగా ప్రతిపాదిస్తుంది.

అయితే ఇది ఎవరో బయటి నుండి తీర్పు ఇచ్చినట్లుగా కాకుండా, ‘ ఏమి చేయాలో?’ అనేదానికోసం భాగాస్వాములందరూ ఆ మార్పు ప్రక్రియ లో పాలు పంచుకొంటూ నిర్ణయించటము అతి ముఖ్యమైన విషయం. అంతె కాక ప్రతి రంగంలో ఏ విధమైన చర్యలు మరియు ప్రక్రియలు ప్రత్యామ్నాయాలుగా పరిగణించ బడుతాయో, ఏవి పరిగణించ బడవో అన్నది గుర్తిస్తూ ఫ్రేమ్ వర్క్ ఇచ్చిన కొన్ని ఉదాహరణలు క్రింద క్లుప్తంగా వివరించడం జరిగినది.

## వివిధ రంగాలలో ఉన్న ప్రత్యామ్నాయాలు ఏవి?

12 రంగాలలో ప్రత్యామ్నాయాలు అని పరిగణింపబడే ప్రయత్నాలకుసూచికలను ఈ ఫ్రేమ్ వర్క్ తెలియ చేస్తుంది.ఈ ప్రత్యామ్న్యాలకు నిజమైన ఉదాహరణలుగా నిలచిన ప్రయత్నాలను వికల్ప సంగం వెబ్ సైట్ నుండి గ్రహించడం జరిగినది.

1. ***సమాజము, సంస్కృతి మరియు శాంతి***

- ఇందులో మానవ జీవితపు సాంఘిక మరియు సాంస్కృతిక కోణాలను ఫలవంతం చేసే ప్రయత్నాలు ఉన్నాయి;
- భారత దేశపు భాషా వైవిద్యత, కళలు మరియు చేతి పనుల వైవిధ్యమును సుస్థిరం చేసేవి;
- కుల, వర్గ,లింగ, ప్రాంతీయత, అక్షరాస్యత,జాతి,మత మరియు ప్రాంతీయ అసమానతలను ( గ్రామీణ-పట్టణ, దగ్గర-దూరప్రాంతాలు) తొలగించేవి;
- వివిధ ప్రాంతాలకు చెందిన, వివిధ మతాలూ మరియు సంస్కృతి గలకమ్యూనిటీల మధ్య సామరస్యం పెంపొందించేవి;
- ప్రస్తుతం అణగారిన,దోపిడీకు గురైన, దారిద్ర్య రేఖకు అంచున వున్న, వికలాంగులు లేదా విభిన్న ప్రతిభావంతుల మరియు లింగత్వ పరంగా మైనారిటీ వర్గాల వారికి గౌరవ ప్రదమైన జీవితం లభించేలా చేసేవి;

- మరియు నైతికతతో కూడిన ఆలోచించననుమరియు జీవిత విధానాలను ప్రోత్సహించేవి మరియు ఆధ్యాత్మిక ఉన్నతి కోసం అవసరమయ్యే చేయూతను ఇచ్చేవి కలిసి ఉంటాయి.

కొన్ని ఉదాహరణలు మనసుకు స్ఫురిస్తున్నాయి; *'భాష*చేసిన పని- భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న భాషలను డాక్యుమెంట్ చేయడము, భాషల వైవిధ్యమును నిలిపేందుకు కృషి చేయడం, వీటితో పాటు ప్రజల ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజికఅంశాలను సమ్మిళితంకోనడము- వీరి'Peoples linguistic survey of India'(*'భారత ప్రజల భాషల పై సర్వే'*) భాగంగా 780 భాషలను డాక్యుమెంట్ చేయడము జరిగినది.( http://www.vikalpsangam.org/article/the -language-of-diversity/ ని చూడండి).

సియాటల్ కు చెందిన స్వచంధ సంస్థ *'లాండేస'* పశ్చిమ బెంగాల్ లోని యువ మహిళలతో పని చేస్తున్నది. అన్న తమ్ముళ్ళతో పాటు తమ పేరు మీదుగా కూడా వారసత్వ ఆస్తులను పొందెందుకు వారిలో చైతన్యం కల్పించడమే కాక ఆహార భద్రత కోసం వారికి అవసరమైన నైపుణ్యాలను కూడా అందిస్తున్నది.(http://www.vikalpsangam.org/article/how-to-teach-a-girl-tofarm-and-transform-her-life-in-the-process/#VgZ7WPntmko) . స్థానిక/సాంప్రదాయక ఆహారాన్ని సంస్కృతిని భద్రపరచుకోవడాన్ని ప్రోత్సహించడం కోసం 'కల్పవృక్ష' కృషి చేస్తున్నది. స్వయం సహాయక బృందాలుగా తయారుకావడంలో మహిళలకు సౌలభ్యకర్త గా ఉంటూనే భీమాశంకర్ (మహారాష్ట్ర)లో *'అటవీ ఆహార ఉత్సవం'*(వైల్డ్ ఫుడ్ ఫెస్టివల్) ను జరుపుతూ ఆదివాసిలకు స్థానిక, సాంప్రదాయక ఆహారంపై ఉన్న పరిజ్ఞానంను తిరిగి వాడుకలోకి తీసుకొని రావడానికి కృషి చేస్తున్నది. జంక్ ఫుడ్ తాకిడికి గురైన ఈ కాలంలోస్థానిక వంటకాల పట్ల విషయమై వారుగర్వపడేలా ప్రయత్నిస్తున్నది.(http://www.vikalpsangam.rog/article/food-fest-to-revive-tribal-cuisine/#.Vic-wH7hDIU and http://vikalpsangam.org/article/wild-foods-festival-yum/#.Wc4tgdjhXIU) . క్రింద తెలిపిన మరికొన్ని ఉదాహరణలు సుస్థిర వ్యవసాయం ద్వారా జెండర్, కుల అసమానతలను తొలగించేదేలాగో, సుస్థిర చేతి వృత్తుల (క్రాఫ్ట్స్) ద్వారా జీవనోపాధులను ఎలా పొందవచ్చో తెలుపుతాయి. ప్రభుత్వ మద్దతుతో పెట్టుబడి దారుల అజండా ముందుకు దూసుకోనివస్తున్న ఈ తరుణంలో మనం ఈ క్రింది ముఖ్య అంశాలను గమనించాలని ఫ్రేమ్ వర్క్ హెచ్చరిస్తున్నది; ఒక కోణంలో ప్రత్యామ్నాయంగా కనపడే పనులు కూడా ఉదాహరణకు పర్యావరణ పరిరక్షణ,ఆధునికత్వం మూకుమ్మడిగా దాడి చేస్తున్న తరుణంలో అవసరమైన సంప్రదాయాలను నిలుపుకోవటం మొదలైనవి, సామాజిక అన్యాయానికి, అసమానత్వానికి సంబంధించి పక్ష పాతంతో కూడుకొన్న సంకుచిత ఉద్దేశ్యాల తో – కులతత్వం, మతతత్వం,లైంగిక దురహంకారం వంటి మరే ఇతర దురుద్దేస్యాలు కలిగి ఉన్న లేదా ఇతర సంస్కృతి, ప్రజా సమూహాల పట్ల అసహనం తో కూడుకొన్న సంకుచిత జాతీయ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న, అవి అసలు ప్రత్యామ్నాయాలు కావు అని అర్థం చేసుకోవాలి.

2. *ప్రత్యామ్నాయ ఆర్థిక రంగాలు & సాంకేతికత*

నవ్య ఉదారవాద భావనలకు (నియో లిబరల్), ఆర్థిక వ్యవస్థ పైప్రభుత్వఆధిపత్యాన్ని ప్రోత్సహించే అభివృద్ధి "తర్కానికి "(లాజిక్) భిన్నంగా వాటికి ప్రత్యామ్నాయాలను వెతికే ప్రయత్నాలు;

- స్వయం సమృద్ధి, పలు రకాల జీవనోపాధుల పట్ల గౌరవము మరియు వాటికి చేయూత నివ్వడము; ఉత్పత్తిదారుల మరియు వినియోగదారుల సహకార సంఘాలు, సమూహాలు, స్థానిక వ్యాపారాలు మరియు స్థానిక ద్రవ్యం; డబ్బుతో ముడిపడని,సమాన విలువ వినిమయం మరియు బహుమతి రూపంలో నడిచే ఆర్థిక రంగం(గిఫ్ట్ ఎకానమీ);
- పర్యావరణ సూత్రాల పై ఆధారపడిన ఉత్పత్తి, పర్యావరణ మరియు సాంస్కృతిక సమగ్రతను గౌరవించే విన్నూత్న సాంకేతికతలు;
- జీవన ప్రమాణాలను కొలిచే GDP లాంటి సూచికలనుండి దూరంగా జరుగుతూ గుణాత్మకమైన (క్వాలిటేటివ్) హ్యూమన్ –స్కేల్ (మానవీయతనే కొలమానం) వైపు తీసుకోని పోగలిగే స్థానికంగా మరియు వికేంద్రీకరించిన మౌలిక అవసరాలు.

చాల ఉదాహరణలు పైన తెలిపిన వాటిని ప్రతిఫలింపచేస్తున్నాయి; స్థానిక తయారి మరియు ప్రాంతీయ ఆధారిత ఆర్థిక వ్యవస్థలను మొదలు పెట్టిన *కుతంబక్కం* మాజీ సర్పంచ్ *ఇలంగో* *రామసామి* (http://www.vikalpsangam.org/static/media/uploads/resources/kuthumbakkam_1st_july.pdf), పర్యావరణానికి అనుకూలమైన ఉత్పత్తులు- ఈత ఆకులతో ప్లేట్స్, బట్టతో/పేపర్ తో చేసిన సంచులు మరియు జనపనారతో చేసిన పునర్వినియోగ ఉత్పత్తుల తో చెన్నై కు చెందిన మహిళలకు శిక్షణ ఇచ్చి ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం చూపే దిశలో వెళుతున్నారు. వారి 'నమ్మభూమి' అనే ప్రయోగము 'వాడి పారేసే సంస్కృతి'ని ఎదుర్కొనేలాఅనేక ప్రత్యామ్నాయ ఉత్పత్తులను తయారుచేస్తున్నది(http://vikalpsangam.org/article/two-women-engage-in-battle-against-plastic/).

రైతులు, బెస్తవారు, సంచార పశు పోషణ పై ఆధార పడినవారు, కళాకారులు ఏంతో మంది 'ఉత్పత్తిదారుల కంపెనీ'లను ఏర్పాటు చేసుకొన్నారు.ఉదా: 'టింబక్టు కలెక్టివ్' చే ఏర్పాటు చేయబడిన 'ధరణి', గ్రామీణ ప్రజలు- ముఖ్యంగా మహిళలు,యువత- సాధికారత వైపు నడిచేలా సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహిస్తున్నది; సుస్థిర పద్దతులలో జీవించేలాగున మరియు పర్యావరణ పరిరక్షణ ద్వారా అభివృద్ధిని ప్రోత్సాహించే లాగున కృషిచేస్తున్నది(http:/vikalpsangam.org/article/very-much-on-the-map-the-timbaktu-revolution/).

ఇంకొక ఉదాహరణ 'గూన్జ్'- దుస్తులపరంగా'డబ్బు అవసరంలేని ఆర్థిక వ్యవస్థ' కోసం చేసే ప్రయత్నం ఇది;'పనికి దుస్తులు' అనే నినాదంతో చేస్తున్నఈ కృషి, విపత్తు కాలంలో పంచబడే వస్తువుగా కాకుండా ఆదాయాన్ని ఇచ్చే ఒక విలువైన వనరుగా దుస్తుల స్థాయిని పెంచుతున్నది. వస్తువినిమయం అనే పాత పద్దతిని తిరిగి స్వాగతిస్తూ,

డబ్బు రూపంలోని వనరులపైన ఆధారపడటాన్ని తగ్గిస్తూ, వస్త్రం (మెటీరియల్) మరియు కూలి(లేబర్) అనే రెండు రకాలైన వినిమయ ద్రవ్యాలతో ముడిపడి ఈ పద్ధతి పనిచేస్తుంది

(http://www.vikalpsangam.org/article/cloath-as-currency-how-goonj-is-creating-a-parallel-cashless-economy/#.Vgoyvvntmko).

ఇక్కడ కూడా ఫ్రేమ్ వర్క్'కాబోయే ప్రత్యామ్నాయాలను' హెచ్చరిస్తుంది; పూర్తిగా లోతైన సామాజిక మరియు రాజకీయ పరమైన అంశాలకు మార్కెట్ & సాంకేతికతల పైన విపరీతంగా ఆధారపడిన పరిష్కారాలు లేదా ప్రస్తుతం ఉన్న వ్యవస్థ చుట్టూనే తిరుగుతూ చిన్న చిన్న మార్పులతో పనిచేసే 'గ్రీన్ గ్రోత్/ గ్రీన్ కేపిటలిసం' వంటి మార్గాలు, కేవలం పై పైనేపని చేసేవి లేదా తప్పుడు పరిష్కారాలు చూపేవిప్రత్యామ్నాయాలుగా పరిగణించబడవు.

***3. జీవనోపాధులు***

స్థానికంగా కేంద్రీకృతమయ్యే ఆర్థికరంగం కోసం పనిచేస్తూసంతృప్తి,గౌరవం కలిగించే విధమైన, పర్యావరణ పరంగా సుస్థిర జీవనోపాధులను మరియు ఉద్యోగాలను కల్పించగలిగేవి ప్రత్యామ్నాయాలు అనుకోవచ్చును .ఇందులో భాగంగా

- ప్రస్తుతం సాంప్రదాయకంగా వస్తున్న వృత్తులను ఆ కంమునిటీలు కొనసాగించడానికి అవసరమయ్యే అనువైన పరిస్థితులు కల్పించబడాలి.
- వ్యవసాయము, సంచార పశుపోషణ(pastoralism) సంచార జీవనం, అటవీ, మత్స్య, చేతివృత్తులు మరియు ఇతర ప్రాథమిక రంగాలు; లేదా తయారీ & సేవల రంగాలలో పర్యావరణ పరంగా సుస్థిరమైన మరియు గౌరవప్రదమైన ఉద్యోగాలు ఉండవచ్చును.

ఇలాంటి జీవనోపాధులకు ఉదాహరణలు :తెలంగాణా లోని 'డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ'కి చెందిన దళిత మహిళలు సుస్థిరమైన సేంద్రియ వ్యవసాయాన్ని పునరుజ్జీవనం చేస్తూ, జీవ-వైవిధ్య వ్యవసాయ పద్ధతులు, విత్తనాలను సాంప్రదాయకంగా భద్రపరచుకోవడము, ఆఫ్రికా-ఇండియా మిల్లెట్ నెట్వర్క్ ను ప్రారంభించడము జరిగినది. దీనికి జాతీయ మరియు అంతర్జాతీయ గుర్తింపు లభించినది(http://www.vikalpsangam.org/article/cultivating-biodiversity-peasant-women-in-india/#VgTVlMvtmko).ఆంధ్ర ప్రదేశ్ లో చిన్న రైతులు 'టింబక్టు కలెక్టివ్' తో కలసి పనిచేయడము(http://vikalpsangam.org/article/very-much-on-the-map-the-timbaktu-revolution/); కచ్ ప్రాంతం లో సంచార పశుపోషకులు (pastoralists) కోసం 'సహజీవన్' చేస్తున్న సహకారం(http://kalpavriksh.org/images/alternatives/CaseStudies/KachchAlternativesReport.pdf) కొన్ని ఉదాహరణలు.మహారాష్ట్ర లో పని చేస్తున్న మహిళా పశువైద్య నిపుణుల జట్టు 'అంతర' అనే పేరుతో చిన్న రైతులు,ఆదివాసీలు, సంచార పశుపోషకులు ,దళితులూ మరియు మహిళల సమస్యల పరిష్కారం కోసం సుస్థిరమైన, మన్నికైన, నిరూపితమైన, ప్రజల జ్ఞానానికి పెద్దపీట వేసే పద్ధతులను డాక్యుమెంట్ చేసి ఒక బలమైన 'ప్రజల జ్ఞాన భాండాగారాన్ని' తయారుచేసినది(http://anthra.org/index.php) ; 'ది ఫుడ్ సొవేర్నిటి అలయన్స్' వారు ఆదివాసీలు,దళితులు,సంచార పశుపోషకులు, చిన్న సన్నకారు రైతుల కోసం 'ఆహారం పైన సార్వభౌమ

హక్కులను' కలిగి ఉండటానికి మరియు భూమాత యొక్క హక్కులను' కాపాడుకోవటం కోసం ఒక ఐక్య వేదికను ఏర్పాటు చేశారు(http://foodsovereignityalliance.wordpress.com) .ఝర్ఖండ్ ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన 'ఝూర్క్రాఫ్ట్' కళలలో నైపుణ్యం ఉన్న 3,00,000 కుటుంబాలకు జీవనోపాదులను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచడమే కాక వారు తమ కళను చూసే దృక్పథం కూడా మారేలా చేసినది( http://vikalpsangam.org/article/being-the-changejharcraft-in-jharkhand/#Vgzzmvntmko) ;వస్త్రానికి సృజనాత్మకతను జోడించడం ద్వారా చేనేత పని వారు మరియు చేతి వృత్తుల వారు నిలకడ గల జీవనోపాధి పొందుతూ సాధికారతను సాధించేలా 'మల్ఖ' కృషి చేస్తున్నది.(http://vikalpsangam.org/article/the-key-to-the-handloom-crisi/#. ViYyCH7hDIU) ;పూణే లో 'స్వచ్ఛ' అనే కార్యక్రమం ద్వారా చెత్తను ఏరుకొని జీవనం సాగించే మహిళలు సంఘటితమైసురక్షితమైన,గౌరంతో కూడిన పనిచేసే వారిగా చట్టబద్ధ మైన గుర్తింపును పొందగలిగారు(http://vikalpsangam.org/article/picking-a-bright-future/) .

సాంప్రదాయకం లేదా నవీన పద్ధతులు అయి ఉన్నప్పటికీ అవి పని చేసే వారిని శోషణ కు గురిచేసి, పనిచేయని వారు నియంత్రణ మరియు లాభాన్ని ( డబ్బు పరమైన లేక రాజకీయ) వారి చేతులలో ఉంచుకొనే పద్ధతులు ప్రత్యామ్నాయ జీవనోపాదులుగా గుర్తించబడవు . ఇలాంటి పెట్టుబడిదారులు లేక ప్రభుత్వ కార్పోరేషన్లు 'పర్యావరణ హితంగా' చెప్పుకొంటున్నప్పటికీ వారు ఆ దారిలో కార్మికులను దోపిడీ చేయడము లేదా లాభాల పెంచుకొనడంలో శోషణ మార్గాలను పాటిస్తూనే ఉన్నారు.

***4. అవాసాలు మరియు రవాణా***

మానవ ఆవాసాలు (గ్రామీణ,నగర, నగర శివారులు)

- సుస్థిరమైన, న్యాయబద్ధంగా, చిరకాలం మన్నే నిర్మాణ శైలిని కలిగి, అందరూ అందుబాటులో ఇల్లు పొందేలా, స్థానికంగానే ప్రాథమిక అవసరాలు తీరేలా ఏర్పాట్లు.
- పర్యావరణ పునరుజ్జీవనం, తక్కువ వ్యర్థాల విడుదల మరియు వాటి పునర్వినియోగం; నగరాలలో సంపన్నులు ఎక్కువ వనరులను ఉపయోగించడాన్ని తగ్గించడము; విషపూరిత ఉత్పత్తులను పర్యావరణ హితమైన వాటితో పూరించే పద్ధతులు.
- నగరాలలో సంయుక్తంగా వినియోగించుకొనే(కామన్ ఫెసిలిటిస్) పద్ధతుల ఏర్పాటు ;
- ఆవాసాలను నిర్మించడంలో బడ్జెట్ & ప్రణాళికలను సహభాగ పద్ధతిలో వికేంద్రీకరణ;
- సుస్థిరమైన, న్యాయబద్ధమైన రవాణా మార్గాల ప్రోత్సాహం (ప్రత్యకంగా మాస్, పబ్లిక్ మరియు non-motarized). ఇటువంటి నివాస యోగ్యంగాను మరియు పని చేయడానికి అనుకూలంగాను ఉండే ఆవాసాల అన్వేషణ.

ఇలాంటి ప్రయత్నాలకు కొన్ని ఉదాహరణలు : పేదవారు వారికి తగిన నివాసాలు, నీటి లభ్యత, వ్యర్థాల యాజమాన్యము, ఆరుబయలు ప్రదేశాలు (ఓపన్ స్పేసేస్) మరియు సేవలను వారికి వారే ఏర్పాటు

చేసుకోనడము లేదా బయటి నుండి పొందే విషయమై సాధికారత సాధించే లక్ష్యంతో 'హోమ్స్ ఇన్ ది సిటీ' పేరుతో భుజ్ ప్రాంతంలోని చాలా NGOలు ప్రయత్నం చేస్తున్నాయి.(http://bhyjbolechhe.org/en/hic); బెంగళూరు మరియు సేలం నగర పరిదులలోని చిత్తడి నేలలపునరుజ్జీవనం(e.g.kaikondaraballi,http://vikalpsangam.org/static/media/uploads/Resources/kaikondarahalli_lake_casestudy_harini.pdf) ; పూణే కు చెందిన 'వేస్ట్ పికర్ కొ ఆపరేటివ్KKPKP' మరియు 'యూనియన్ SWaCH' వారు నగరాలలో వ్యవసాయం కోసం 'రూఫ్ టాప్ గార్డెనింగ్' ఏర్పాటు(http://swachcoop.com and http://www.kkpkp-pune.org) పూణే లో 'పబ్లిక్ బడ్జెట్' లో పౌరుల అభిప్రాయాలకు చోటు ఇచ్చి భాగస్వామ్య పద్దతిలో బడ్జెట్ ను ఖర్చు చేస్తున్నారు(http://www.vikalpsangam.org/article/participatory-budgeting-in-pune-a-criticle-review/)
.

గొప్పగా ఉన్న లేదా ఖర్చుతో కూడుకొన్న నమూనాలు పర్యావరణ అనుకూలంగా ఉన్నాయని అనిపించినప్పటికీ అవి ఆ పరిస్థుతులకు అనుగుణంగా లేకపోవడం కాని, చాలా మందికి అందుబాటులో లేకపోయినప్పుడు అవి ప్రత్యామ్నాయాలుగా పరిగణించబడవు.

***5. ప్రత్యామ్నా యు రాజకీయాలు***

ఇందులో పొందుపరచిన మార్గాలు

- ప్రజల శ్రేయస్సే ప్రథమ ఆశయంగా జరిగే పాలన, నిర్ణయాధికారం
- గ్రామీణ మరియు పట్టణాలలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం లేదా స్వరాజ్ వంటివితమ సంబంధాలనువిశాల పరిధిలో కలిగి ఉంటాయి
- పర్యావరణ మరియు సంస్కృతులకు దగ్గర సంబందాలు ఏర్పరచుకోనేలా ప్రస్తుత రాజకీయ పరిధులను పునర్నిర్వచిన్నుకొంటూ , పార్టీలకు అతీతమైన రాజకీయ ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి
- ప్రభుత్వ మరియు రాజకీయ పార్టీలలో జవాబుదరితనము మరియు పారదర్శకత తీసుకోనివచ్చే పద్దతులు పెంచుకొంటూ ప్రగతిశీల రాజకీయ చట్రాలు సాధించడమే లక్ష్యంగా కలిగి ఉంటాయి.

పై వాటిని ప్రతిబింబించే కొన్ని ఉదాహరణలు: 'మెంధ-లేఖ' గ్రామం యొక్క ౩౦ సం.ల కథ- గ్రామంలోని ఉమ్మడి వనరులను తన ఆధీనంలోనే పూర్తిగా ఉంచుకొని,నియంత్రణ కలిగి,తామే ప్రభుత్వంగా ప్రకటించుకున్నది ఈ గ్రామం. ఎన్నో ఏళ్ళుగా మరచిపోయిన *'మహారాష్ట్ర గ్రామదాన్ చట్టం-1965'* ను విజయవంతంగా తమ గ్రామంలో అమలు చేసినది. ఈ చట్టంలో భాగంగా గ్రామంలోని రైతులందరూ తమ తమ భూములను గ్రామసభకి దానం చేయడం ద్వారా గ్రామసభను బలోపేతం చేయడమే కాక వారి భూములపై హక్కులను సురక్షితం చేసుకోగలిగారు (pathak and gour-broome2001 and http://www.vikalpsangam.org/article/mendha-lekha-resident-gift-all-their-farms-to-gram-sabha/) . ఒక దశాబ్ద కాలంగా చేసిన ప్రయోగంతో రాజస్తాన్ లోని అర్వారి బేసిన్

ప్రజల చట్టసభ ద్వారా ప్రాంతీయ పర్యావరణ పరమైన నిర్ణయాధికారాన్ని పొందినది(హస్నాట్ 2005). పౌరులకు సమాచారం పొందే హక్కు, లోక్ పాల్ ద్వారా పాలనను చేసే హక్కు మరియు పబ్లిక్ ఆడిట్(ఉదా: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము) మరియు ఇతర అంశాలపైన సాధికారత కోసం కూడా కొన్ని ప్రయత్నాలు చేయడం జరిగినది.

### *6. విజ్ఞానము మరియు మీడియా*

ఇందులో సమాచారము/ విజ్ఞానము మరియు మీడియా కు చెందిన కొన్ని ఉపకరణాలను 'మార్పు' కోసం ఉపయోగించుకొనే ప్రయత్నాలు జరిగినవి. అవి

- నూతన- సాంప్రదాయక, గ్రామీణ - నగర, అధికార - అనధికార పరిధులలోని విజ్ఞాన/ సమాచార ప్రక్రియలను సమంగా ఉపయోగించుకోవడము
- విజ్ఞానాన్ని ప్రజలకు చెందినదిగా చేయడము , ప్రజలందరికీ అందుబాటులో ఉంచడము
- వివిధ రకాలప్రత్యామ్నాయ మరియు విన్నూత్న ప్రసార మాధ్యమాలను కమ్యూనికేషన్స్ కోసం ఉపయోగించుకోనడము.

ఈ విషయమై కొన్ని ఉదాహరణలు: 2007 సం. లో శ్రామికులు మరియు కార్యకర్తలు కలసిన పౌర సమాజం చే గుజరాత్ రాష్ట్రం, భుజ్ పట్టణం లోప్రారంభించిన 'అర్బన్ సేతు(urban Bridge)' కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నివసించేవారందరికీ ముఖ్యంగా మురికివాడలలోని వారితో కలిపి, వారి హక్కులను వారు తెలుసుకోనడము, వారికోసమై అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, విధానాల గురించి సమాచారము తెలిపి వారి సామర్థ్యాలను పెంచడం జరిగినది (http://vikalpsangam.org/article/a-bridge-not-too-far/#.VgUFNMvtmko). ఛతీస్ ఘడ్ లోని మారుమూల గ్రామాలకు 'పాలన' చేరువ చేసేందుకు 'CG నెట్ స్వర' వారు మొబైల్ మరియు రేడియో సాంకేతికతను ఉపయోగిస్తున్నారు (http://www.vikalpsangam.org/article/cell-phone-based-netwrking-system-in-the-forests/).

### *7.పర్యావరణం మరియు జీవావరణము*

ఈ అంశాల పరంగా చేసిన ప్రయత్నాలు

- పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించే విధంగా స్థానిక కమ్యూనిటీ నేతృత్వంలో అక్కడి భూమిని పరిరక్షించడము
- నీటి మరియు జీవవైవిధ్య పరిరక్షణ, కాలుష్యం మరియు వ్యర్థాలను నివారించడము లేదా తగ్గించడం
- క్షీణిస్తున్న జీవావరణవ్యవస్థలను పునరుద్ధరించడం
- మానవులు కూడా జీవవైవిధ్యంలోఒక భాగమనే భావన, జీవం యొక్క పవిత్రత పై గౌరవాన్ని పెంచే దిశగా అవగాహన కల్పించడం మరియు పర్యావరణ నీతిని ప్రోత్సహించడము.

భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో కమ్యూనిటీ నేతృత్వంలో పరిరక్షణ(కమ్యూనిటీ కన్సర్వేడ్ ఏరియాస్-CCA) చేపడుతున్న ఉదాహరణలు కొన్ని వేలవరకూ ఉన్నాయి. CCAలు ఉన్న ప్రాంతాలలో మానవులు మరియు వన్యప్రాణులు కలసి మనుగడ సాగిస్తారు. జీవ వైవిద్యానికి తీవ్ర అపాయం పొంచి ఉన్న ఈ కాలంలో స్థానిక కమ్యూనిటీలు చేపట్టే సంరక్షణ కృషికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నది (http://www.kalpvriksh.org/index/.php/conservation-livelihoods1/community-conserved-areas) . ఉదయపూర్, సేలం,బెంగళూరువంటి నగర ప్రాంతాలలో

కూడా పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించే ప్రయత్నాలు ఇంకా కొన్ని జరుగుచూనే ఉన్నవి(http://vikalpsangam.org/statistics/media/uploads/resources/kaikondrahalli_lake_casestudy_harini.pdf.ఉదయపూర్ లోప్రజలతో ఏర్పాటు చేయబడిన"ఝీల్ సంరక్షణ్ సమితి" అక్కడి నీటి నిర్వహణ మరియు కాలుష్య సంబంధిత సంక్షోభాలపై అవిశ్రాంతంగా పని చేస్తూ నగరంలోని నీటి సమస్యలు మరియు సరస్సు యొక్క పునరుజ్జీవనం కోసం ఉద్యమిస్తున్నది (http://vikalpsangam.org.article/anil-mehta-a-man-with-a-mission/#.ViYCL37hDIU; http://www.vikalpsangam.org/article/life-of-pi-yush-21st-century-activist-salem/#V6wEuWVkTSo). పర్యాటకాన్ని కూడా పర్యావరణ అనుకూలంగా ఉండేలా చేసే కృషి కూడా జరుగుచున్నవి. సిక్కిం రాష్ట్రం ,యుక్సోం అనే గ్రామంలోని యువత 'కన్చేన్జోంగ సంరక్షణ కమిటీ (KCC)' ని 1997 లో ప్రారంభించి' ఆదాయ వరనురులను', పరిరక్షణ ద్వారా 'పర్వత పర్యాటక అభివృద్ధి' రెండింటిని సమతుల్యతతో సాధించగలిగారు. కమిటీ ద్వారా 'హోం స్టే', ట్రెక్కింగ్ లో వ్యర్థాలు వేయకుండా (జీరో వేస్ట్ ట్రెక్కింగ్) మరియు 'ఎకో టూరిజం సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ అఫ్ యుక్సోం' ను ఏర్పాటు చేసుకొన్నారు (http://www.vikalpsangam.org/article/conserving-sacred-spaces-kanchendzonga-conservation-committee-sikkim/). అంతే కాక స్థానిక బాలబాలికలకు జీవ వైవిధ్య అంశాలపైన వారికి అర్థమయ్యే విధంగా పాటాలు మరియు ఇతర మార్గాల ద్వారా నేర్పించే కృషి జరుచున్నది.

కాలుష్యం తగ్గిచడం కోసం కార్బన్ ఉద్గారాలను తగ్గించడం కాకుండా పై పై పరిష్కారాలుగా చెట్లు పెంచటం లాంటివి పర్యావరణ సమస్యలకు ప్రత్యామ్నాయాలుగా పరిగణించకపోవచ్చు.

## 8. శక్తి వనరులు

క్రింది తెలిపిన ప్రయత్నాలను ప్రత్యామ్నాయాలుగా గుర్తించవచ్చును

- పర్యావరణానికి హాని చేసేవి, సుస్థిరముకానివి మరియు కేంద్రీకృత శక్తి వనరులకు ప్రస్తుత ప్రత్యామ్నాయాలు ప్రోత్సహించుట
- పవర్ గ్రిడ్లో సమాన హక్కులు పొందడము, వికేంద్రీకృత మరియు కమ్యూనిటీచే నడుపబడేపునరుత్పాదక వనరులు మరియు మైక్రో-గ్రిడ్ల ఏర్పాటు.
- పాసివ్ హీటింగ్ మరియు కూలింగ్ వంటి విద్యుతేతర శక్తి వనరులను ప్రోత్సహించుట
- వినియోగము మరియు పంపిణీలో నష్టాలను తగ్గించడము, అధిక వినియోగాన్ని నియంత్రించుట
- శక్తిని పొదుపు (ఎనర్జీ సేవింగ్) చేయగలిగే సామర్థ్యం గల పదార్థాల వాడుకను ప్రోత్సహించుట

వీటికి ఉదాహరణలుగా ఎన్నో వికేంద్రీకృత పునరుత్పాదక ఎనర్జీ ప్రాజెక్టు ఉన్నవి. బీహార్ లోని ధరణి మైక్రో-గ్రిడ్ ను గ్రీన్ పీస్ ఇండియా వారు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ ఎనర్జీ డెవలప్మెంట్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు (http://www.vikalpsangam.org/article/energy-empowerment-the-story-of-bijli-and-dharani/#VgaQefntmko). మరొక ఉదాహరణగా బీహార్ లో BASIX వారు సౌరశక్తి తో మైక్రో-గ్రిడ్ ఏర్పాటుచేసి గ్రామం మొత్తానికి విద్యుత్ ను అందచేయగలిగినారు. ఈ ప్రాజెక్ట్ ను కేంద్రీకృత విద్యుత్ గ్రిడ్ పద్ధతికి వ్యతిరేకంగాకమ్యూనిటీకిస్వంతమైన మరియు కమ్యూనిటీనిర్వహించబడగలిగే విధాన లక్ష్యంతో ఏర్పాటుచేయడమైనది(http://www.basixindia.com/). ఎక్కువగా దక్షిణ భారతదేశంలో కేంద్రీకృతమై ఉన్న ఒక సోషల్ ఎంట్రప్రెన్యూర్సంస్థ- SELCO. ఇది సుస్థిర ఇంధన వరనరులను మరియు సేవలను నిరాదరణకు గురైన కుటుంబాలకు మరియు చిన్న వ్యాపారాలకు అందించడానికి విస్తృతంగా పనిచేస్తున్నది. ఇది దేశంలోని మారుమూల ప్రాంతాలలో అవగాహన మరియు కీలక ఆర్థిక పథకాల ద్వారా తన సేవలను అందిస్తున్నది.(http://www.selco-india.com).

ఏవైతే అధిక ఖర్చు, అధునాతన సాంకేతికత మరియు ప్రక్రియలు తో కూడుకొనికొని ఎక్కువ మంది ప్రజల పరిస్థితులకు అనుగుణంగా లేవో, లేదా పేద ప్రజలకు అందుబాటులో లేని, పర్యావరణ పరంగా ఎక్కువ నష్టపరిచే కేంద్రీకృత, చమురు ఆధారిత గ్రిడ్ వ్యవస్థలు / పునర్వినియోగ శక్తి ప్రాజెక్టులు ప్రత్యామ్నాయ పరిగణన లోకి తీసుకోనబడవు. ప్రస్తుతం ప్రభుత్వ

చేపడుతున్నప్రయత్నాలలో పెద్ద స్థాయి సౌర శక్తి ప్రాజెక్టులకు సంబంధించి చివర తెలిపిన పద్ధతి ఎక్కువ ఆందోళన రేకెత్తిస్తున్నది.

**9. అభ్యాసము (నేర్చుకొనడము) మరియు విద్య**

ఇలాంటి ప్రయత్నాలలో భాగంగా

- పిల్లలు మరియు ఇతరులు వారికి స్థానిక పర్యావరణానికి మరియు సంస్కృతికి సంబంధించిన అంశాలను కేవలం యాంత్రికంగానే కాకుండా చేతులు, మనసుపెట్టి, ఆసక్తి తో ప్రశ్నిస్తూ, సంయుక్తంగా ఆలోచిస్తూ, చేస్తూ, సమగ్రంగా నేర్చుకొంటారు.
- వ్యక్తిస్థాయిలోనే కాక సామూహికంగా ఉన్న సంబంధాలను, బలాలను కూడా పెంచుకొంటారు.
- అధికారిక- అనధికారిక, సాంప్రదాయక- నూతన , స్థానిక- అంతర్జాతీయతలను కలిపి ఒకటికి ఒకటి బలం చేకూర్చే ప్రయత్నాన్ని చేస్తారు.

జీవం లేని, మార్పుకు అనుకూలించని ప్రధాన స్రవంతికి చెందిన విద్యావిధానం ఉధృతంగా ఉన్నప్పటికీ పైన తెలిపిన విధంగా ఉన్న ఉదాహరణలు భారత దేశంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఉదా: తన ఆవాసానికి కావలసిన శక్తి వనరులకు సంబంధించి స్వయం సమృద్ధి సాధించిన లడక్ లో ఉన్న SECMOL సెంటర్ (http://vikalpsangam.org/article/secmol/#VgTg5Mvtmko) మధ్య ప్రదేశ్ , 'బద్వని' లో ఆదివాసిలకోసం ఏర్పాటు చేసిన 'అధర్శిల' అనే రెసిడిన్షియల్ పాటశాల విద్యార్థులకు నేర్చుకొనే వాతావరణం సాంప్రదాయక మరియు సాంస్కృతిక పరిజ్ఞానాన్ని పెంచే విధంగా ఉండాలని గట్టిగా భావిస్తున్నది (http://www.vikalpsangam.org/article/the-school-on-the-hill/#V6tfnmVkTSo); ఛత్తీస్ ఘడ్ బస్తర్ ప్రాంతం 'బలేన్గ పర' లో ఏర్పాటుచేసిన '*ఇమ్లీ మహువా స్కూల్ ఫర్ ఆదివాసి కమ్యూనిటీస్*' లో విద్యార్థులకు వారు పాటశాలలో ఏమి నేర్చుకోవాలనే నిర్ణయం వారే తీసుకొనే స్వేచ్ఛాయుత వాతావరణాన్నికూడాకల్పిస్తున్నది (http://www.vikalpsangam.org/static/media/uploads/Resources/imlee_mahua_learning2.pdf) ; గుజరాత్ కచ్ ప్రాంతంలో కరిగార్శాల అఫ్ హున్నర్శాల ఫౌండేషన్ వారు స్థానిక ప్రజల కోసం సామాజిక సాధికారత, విజ్ఞాన పరంగా నెట్ వర్కింగ్, పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాల సహాయంతో ప్రజలు తమ ఆవాసాలను వారే పునర్నిర్మాణం చేసుకొనే విధంగావారి సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో పని చేస్తున్నది. (http://issue.com/hunnarshala/docs/newsletter-vol1).

**10. ఆరోగ్యము మరియు పరిశుభ్రత**

ఇందులో కనబరచిన ప్రయత్నాలు

- పరిశుభ్రత మరియు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే పౌష్టిక ఆహారం, నీరు అందరికీ అందుబాటులో ఉంచడము
- వైద్య సౌకర్యాలను పొందడం మరియు అనారోగ్య అంశాలను దూరం చేసే విధానాలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడము
- నివారించగలిగే వ్యాధుల గురించి వైద్య సదుపాయాలను సాంప్రదాయకంగా అందుకోలేని వారికి ఆ సౌకర్యాలు అందించడము
- వివిధ వైద్య వ్యవస్థలను, సాంప్రదాయక మరియు నూతన వైద్య విధానాలను సమ్మిళితం చేయడము
- భారత దేశంలో మునుపటి కాలంలో ఉన్న వివిధ వైద్య విధానాలైన నాటు వైద్యం, ప్రకృతి వైద్యం,ఆయుర్వేదం, యునాని మరియు ఇతర పద్ధతులను తిరిగి ప్రాచుర్యంలోకి తేవడము.
- కమ్యూనిటీఆధారిత యాజమాన్యం, నియంత్రణలోకి ఆరోగ్య సంరక్షణ మరియు పరిశుభ్రత అంశాలను తీసుకొనిరావడము.

భారత దేశం లో ఇలాంటి ప్రయత్నాలు పెరుగుతున్నవి. ఉదాహరణలు : ఛత్తీస్ ఘడ్ లోని 'స్వస్థ్య స్వర' వారు సాంప్రదాయక మూలికా వైద్య విధానాలను, అక్కడి 'వైద్య' మరియు ఆయుర్వేదిక్ వైద్యుల పరిజ్ఞానాన్ని గ్రామీణులు తమ ఆరోగ్య పరిరక్షణ కోసం ఉపయోగించుకోనే లక్ష్యం తో పని చేస్తున్నది. (http://www.vikalpsangam.org/article/swastya-swara-a-unique-communiy-health-solution/#V6tiv2VkTSo).అదేవిధంగా తమిళనాడు లోని 'ట్రైబల్ హెల్త్ ఇనిషియేటివ్'వారు సెట్టిలింగి లోయ ప్రాంతం లోని ఆదివాసీ ప్రజలకు కావలసిన కనీస వైద్య సదుపాయాల కోసం కోసం వివిధ రకాలైన సామాజిక ఆరోగ్య కార్యక్రమాలను చేపట్టారు (http://www.tribalhealth.org)

## ***11 . ఆహారము మరియు నీరు***

ఆహారము మరియు నీరు అంశాల పరంగా భద్రత, సాధికారత సాధించేందుకు చేసే ప్రయత్నాలు

- సురక్షితమైన మరియు పౌష్టిక ఆహార ఉత్పత్తి మరియు అందుబాటు
- వైవిద్యభరితమైన భారతీయ వంటలు మరుగున పడకుండా వ్యాప్తి లోకి తేవడము
- ఆహార ఉత్పత్తి మరియు పంపిణీ ప్రక్రియలపైన కమ్యూనిటీ యొక్క నియంత్రణ
- సాగుచేయని / అటవీ (wild) ఆధారిత ఆహారాన్ని గుర్తించి , ప్రోత్సహించడము
- నీటి నిల్వ, నీటి వినియోగము మరియు పంపిణీ వికేంద్రీకరణ
- పర్యావరణపరంగా సుస్థిరమైన, సమర్ధవంతమైన, సమానత్వంతో ఉండే ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల సంబంధాలు
- నీరు అన్నది అందరికీ చెందినది అనే వాదనను కొనసాగించడము
- నీరు మరియు చిత్తడినేలలను(wetlands) ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించుకోనడాన్ని ప్రోత్సహించడము.

వీటికి సంబంధించి భారత దేశంలో చాలా ఉదాహరణలు ఉన్నాయి. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ మరియు టింబక్టు ల గురించి ఇంతకుమునుపే తెలపడం జరిగినది. ఇవి కాకుండా పూణే చుట్టూ ప్రక్కల పనిచేస్తున్న 'గోరుస్ ఆర్గానిక్ ఫార్మింగ్ అసోసియేషన్' వారు'కమ్యూనిటీ సహకారంతో వ్యవసాయం' చేయడంలోభాగంగా చిన్న రైతులకు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ ఇస్తూ వారి పంటకు మార్కెటింగ్ కల్పిస్తూ ఏడాదంతా ఎప్పుడైనా మద్దతు ధరతో కొనుగోలుచేస్తున్నారు(http://vikalpsangam.org/article/placing-faith-in-the-farmer/#VhYMxvntmko).మరొక ఉదాహరణ, గుజరాత్ 'కచ్' లోని 'అరిడ్ కమ్యూనిటీస్ అండ్ టెక్నాలజీస్(ACT) అను సంస్థ శుష్క, అర్ధ శుష్క ప్రాంతాలకు చెందినకమ్యూనిటీ వారికి ఫెసిలిటేషన్ మరియు సాంకేతికతను అందచేయడం ద్వారా వారు పర్యావరణ సంబందిత చిక్కులను అధిగమిస్తూ వారి జీవనోపాధులను బలోపేతం చేయడం చేస్తున్నది. ఇందులో భూగర్భ జల యాజమాన్యం మరియు అర్బన్(urban) వాటర్ షెడ్ యాజమాన్యం పై ఎక్కువ దృష్టి పెట్టడం జరుగుచున్నది (http://www.kalpvriksh.org/images/alternatives/casestudies/kachhalternativesReport.pdf and http://act-india.org)http://www.indiawaterportal.orgఅనే పోర్టల్ లో అనేక ఇతర ఉదాహరణలు అందుబాటులో ఉన్నవి.

ఆరోగ్యకరమైన లేదా సేంద్రియం (ఆర్గానిక్) అయినప్పటికీ ఎక్కువ ప్రాచుర్యంలోకి తెచ్చి ,భ్రమింప చేసే ఆహారం; ఎక్కువ మంది ప్రజలకు సంబందించని ఖరీదైన సాంకేతికత తో కూడిన నీటివనరులకు చెందిన పరిష్కార మార్గాలు ప్రత్యామ్నాయాలుగా పరిగణించబడవు.

## ***12. అంతర్జాతీయ సంబంధాలు***

ఇందులో ప్రభుత్వ లేక పౌర సమాజం పూనుకొన్న ప్రయత్నాలు ఉంటాయి. ఇవి అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ శత్రుత్వాల వల్ల ప్రభావితమైన అతి తీవ్రమైన పోటీలకు ప్రత్యామ్నయాలను అందిస్తాయి. అవి

- పౌరులు మరియు దౌత్యవేత్తల స్థాయిలో దేశాల మధ్య చర్చలు
- సైన్యం,పోలీస్,నిఘాల పై చేసే ఖర్చుల పై మారటోరియం మరియు తగ్గింపు
- హాని కలిగించే వ్యాపారాలు(ఉదా: ఆయుధాలు, హానికర రసాయనాలు, వ్యర్థాలు) పైన నిషేధము
- 'దేశం-రాష్ట్రము' అనే భావనను కూడా తిరిగి పరిశీలించుకోవడము
- ప్రపంచ ప్రజలందరి మధ్య మంచి సంబంధాలపై గట్టి ప్రయత్నం చేయడము

వీటికి ఉదాహరణలుగా భారత్ మరియు భారత దేశంలోని పౌర సమాజం చేస్తున్న ప్రయత్నాలుగా -భారత్ మరియు పాకిస్తాన్ దేశ ప్రజల మధ్య చర్చలు, నిరాయుధీకరణ, అలీనోద్యమము (non-alignement), పర్యావరణ సుస్థిరత మరియు ఇతర ప్రపంచస్థాయి విధానాలపై అనుకూల వాదనలు వినిపించడము.

భారత్ మరియు ఇతర ప్రాభవంలోకి వస్తున్న దేశాలు (బ్రిక్) అందరూ కలిసి అమెరికా మరియు యూరోప్ దేశాలకు పోటీగా తయారుకావడం కూడా ఇప్పటివరకు అభివృద్ధి చెందిన దేశాల విధానం అయిన ప్రభుత్వ-కార్పొరేట్ ఆధిపత్యం తో చేసిన నియో లిబరల్ విధానం మాదిరిగానే(Bond 2015) ఉంటుంది. అందువలన ఈ పద్ధతి ప్రత్యామ్నాయం క్రింద పరిగణించబడవు.

## ప్రత్యామ్నాయాలలో ఏ సూత్రాలు వ్యక్తీకరించబడుతాయి?

వివిధ సంఘాలలో పంచుకొన్న పైన తెలుప బడిన ప్రత్యామ్నాయాలలో అంతర్లీనంగా ఉన్న మూల సూత్రాలను స్పష్టంగా తెలపడమే ఫ్రేమ్ వర్క్ యొక్క అతి ముఖ్యఉద్దేశ్యము (http://vikalpsangam.org/about/the-search-for-alternatives-key-aspects-and-principles/). ఇందులో భాగంగా చేసిన ప్రయత్నాలు/ కృషి చాలా వైవిధ్యం గా ఉంతాయి. స్థానిక పరిస్థితులు వేర్వేరుగా ఉండటం మూలాన, అదేవిధమైన ప్రతిరూపాలు (replicable) మరొకచోట సృష్టించలేమనే నిజం గుర్తించబడినది.అయితే అందులోని అంతర్లీన సూత్రాలను నేర్చుకొనడం వలన వేరొకచోట అలాంటి ప్రత్యామ్నాయాలు సృష్టించడంలో సహాయపడుతాయి.

ఫ్రేమ్ వర్క్ గుర్తించినదేమిటంటే ఈ "సూత్రాలు మానవ నైతిక విలువలను పునాదిగా చేసుకొని, శాంతి, సానుభూతి, నిజాయితి & సత్యం తోనూ క్షమా,దయ మరియు సంరక్షణలను కలిగి ఉంటాయి. ఈ గుణాలు అన్నీ ఆధ్యాత్మిక సాంప్రదాయాల మరియు లౌకిక నీతుల మద్దతు కలిగి ఉంటాయి మరియు వీటిని క్రింద వివరించిన సూత్రాలను చర్చించే సందర్భంలో మూలంగా భావించడం చాలా ముఖ్యమైనది.

ఫ్రేమ్ వర్క్ఏర్పాటుచేసిన సూత్రాలు క్రింది విధంగా ఉన్నాయి(వివరణ లేక నిర్వచనాలతో)

- Ecological integrity and the rights of nature
- పర్యావరణ సమగ్రత మరియు ప్రకృతి యొక్క హక్కులు
- Equity, justice and inclusion
- సమత్వం,న్యాయం మరియు సమ్మిళితము
- Right to and responsibility of meaningful participation
- అర్థవంతమైన భాగస్వామ్యం వహించే హక్కు మరియు భాద్యత
- Diversity and pluralism
- వైవిధ్యము మరియు బహుళత్వము
- Collective Commons and solidarity with individual freedoms
- సమిష్టి తత్వమూ మరియు వ్యక్తిగత స్వేచ్ఛ కై సంఘీభావము
- Resilience and adaptability
- పరిస్థితులను అనుగుణంగా (అనువర్తన )మరియు తిరిగి నిలబడగలిగే లాఘువం

- Subsidiarity, self-reliance and Eco regionalism
- అనుబంధనీయత, స్వయం సమృద్ధి మరియు పర్యావరణ ప్రాంతీయత
- Simplicity and sufficiency
- సరళత్వం మరియు సమృద్ధి
- Dignity and creativity of labour and work
- పని మరియు కష్టించేతత్వంలో గౌరవము మరియు సృజనాత్మకత
- Non-violence, harmony, peace
- అహింస, సామరస్యం , శాంతి
- Efficiency in production and consumption(in terms of energy and material usage)
- ఉత్పత్తి మరియు వినియోగంలో సామర్థ్యము ( శక్తి మరియు వనరులు ఉపయోగించడంలో)
- Ethical of spiritual worldview
- నైతిక లేదా ఆధ్యాత్మికతతో కూడిన దృష్టికోణం

## *ఇలాంటి భవిష్యత్ ప్రత్యామ్నా యాల వైపు దారి చూపే వ్యూహాలు*

పైన తెలిపిన కీలకసూత్రాలవైపుగా ప్రపంచాన్ని కదల్చడానికోసమై ఫ్రేమ్ వర్క్ చాలా వ్యూహాలను మరియు కార్యక్రమాలను గుర్తించినది.ఇదే సృజనాత్మక మార్గాన్ని ప్రోత్సహించడం కోసం'సంగం' చేపట్టిన నెట్వర్కింగ్ మరియు ప్రత్యామ్నాయాల విధానాలను మరింత ముందుకు తీసుకోనిపోవలసిన అవసరం ఉన్నది.

అయితే ఇదే సమయంలో" అస్థిరత , అసమానత మరియు అన్యాయం పైన ఆలోచన విధానంలో వలస భావజాల ధోరణులు మరియు వ్యవస్థలపై వ్యతిరేకత, పౌర అవిధేయత, సహకారం అందించకపోవడము" (వ్యక్తిగతంగాను మరియు సంయుక్తంగాను) వంటి విషయాల ప్రాముఖ్యతను కూడా 'సంగం' భాగస్వాములుగుర్తించడం జరిగినది. ఈ చర్యలతో పాటుగా గతంలో ఒక పరిధికి లోబడిన లేదా 'మూసివుంచబడిన' విషయాలను తిరిగి వ్యాప్తి లోకి తేవడంద్వారా దళితుల,ఆదివాసిల,మహిళల,భూమిలేనివారి,వికలాంగుల,మైనారిటీల , సంచారజాతుల, డి నోటిఫైడ్ గిరిజనుల,శ్రామికుల మరియు ఇతర అట్టడుగు వర్గాల వారి గొంతుకను వినిపించడానికి వీలు కలిగినది.జెండర్ మరియు లైంగిక సమస్యలపై పని చేసే భాగస్వాములు ఆ విషయాలపై పక్షపాతం చూపే, లేదా వివక్షత చూపే వారిపై ' బహిర్గత పరిచే / వారినే అవమానపరిచే (counter shaming)'వ్యూహాన్ని అనుసరించడాన్ని నొక్కి చెపుతున్నారు, మరికొందరు అహింసా పద్ధతులలో, చర్చలతో సమస్యల పరిష్కారాన్ని సూచిస్తున్నారు. వీటితో పాటుగా వివిధ నమ్మకాలు మరియు సంస్కృతుల నేపథ్యం గలవారందరికి అవగాన కల్పించడము ద్వారా, ఆధ్యాత్మిక మరియు నైతిక ప్రక్రియల ద్వారా ఒకరిని ఒకరు అర్థం చేసుకొని సామరస్యంతో మనుగడ సాగించే విధానాన్ని కూడా మరికొందరు సమర్థిస్తున్నారు. ఫ్రేమ్ వర్క్ లో ఇవే కాక ఇతర మార్గాల ద్వారా ప్రజలు వ్యక్తిగత అభివృద్ధి కొరకై వారి చర్యలకు వారే భాద్యత తీసుకొని, విజ్ఞానాన్ని,అనుభవాలను,వనరులను మరియు నైపుణ్యాలను పంచుకొంటూ చర్చలను నిరంతరం కొనసాగించే విధానం పేర్కొనబడినది.

ప్రాముఖ్యత సంతరించుకున్న ఇతర వ్యూహాలు ఏవనగా –రాజకీయ నిర్మాణాలు పార్టీ మరియు పార్టీ యేతర రూపాల తో కలసి పనిచేయుట,ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రజాస్వామిక మార్గాల ద్వారా సమస్యల పరిష్కారము మరియు మార్పు కోసం ప్రయత్నిస్తూనే అలాంటి వేదికల పరిధిని మరింత పెంచుకోవడానికి కృషి సలపాలి అన్నవి. సామాజిక మరియు పర్యావరణ పరంగా చూసినపుడు భాద్యతాయుత వినియోగ ధోరణులను ప్రత్యేకంగా పట్టణాలలో పెంచడము, వినియోగదారులకు అవగాహన కల్పించడము పేర్కొనటడినవి. ప్రజలలో అవగాహన పెంచడానికి,వారు తమ వ్యతిరేకతను వ్యక్తపరచడానికి,మార్పు గురించి తెలపడానికిప్రధాన స్రవంతి మరియు ప్రత్యామ్నాయ ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవడము, కళారూపాలకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగినది. అయితే కళలు అన్నవి కేవలం ప్రదర్శనకోసమే కాదు;వీటిని రోజువారి జీవితాలలోకి తీసుకొనిరావడము,

ప్రతి మనిషి లోని మరియు కమ్యూనిటీలోని సృజనాత్మకతను వ్యక్తపరిచేలా చేస్తూ, పని మరియు సంతోషాన్ని రెండింటిని ఒకేచోట తీసుకొని రావడము అన్నది చాల ముఖ్యమైనది.

సంగం ప్రక్రియలో ఒక ఆసక్తికరమైన చర్చ- 'ఏ భావజాలాన్ని ప్రాతిపదికగా తీసుకొని మన శోధన చేపట్టాలి ?'. 'శాస్త్రీయ మరియు జానపద/స్థానిక' సాంప్రదాయాలు రెండింటిని మానవీయత తో కలిపి(చివరికి రెండింటి మధ్య చీలిక తీసివేస్తూ) స్వీకరించాలి  అని అందరూ అభిప్రాయపడటం జరిగినది; ముఖ్యమైన మేధావులు , భావజాలాలకు చెందిన ఇద్దరినుండి (గాంధి,మార్క్స్,ఫులే,అంబేద్కర్,ఆరోబిందో,టాగోర్,...ఇతరులు), ఫెమినిస్టులు ,పర్యావరణవేత్తలు, మరియు ఆదివాసీలు/స్థానికులు/గిరిజనులు/దళిత ప్రజలు కలసిన ఈ ప్రక్రియ' ప్రజల మధ్య, అంతర్జాతీయంగా ఉన్నఅన్ని నాగరికతల మధ్య'పరస్పరం నేర్చుకోనడము' అన్నదానిని పొందుపరుస్తున్నది.

ఫ్రేమ్ వర్క్ పేర్కొన్న ఇలాంటి వ్యూహాలు మరియు చర్యలు  భారత దేశంలో ఎక్కడో ఒకచోట 'ముడి రూపంలో '(అన్ రిఫైండ్) ఉంటూ, ఇంతకు మునుపే అభ్యాసంలో ఉండటమో లేక అన్వేషించి ఉండటమో జరిగినది(పైన తెలిపిన ఉదాహరణల పరంగా). వాటిని ప్రధాన స్రవంతి లోకి తీసుకొని రావడంలో వెనుకబడి ఉండటము స్పష్టంగా ఉన్నప్పటికీ అవి జీవించి ఉన్నాయన్న విషయమే కీలకము అంతే కాక పెద్ద స్థాయిలో చేయడానికి అవకాశం ఉన్నది అని తెలిపే ఒక మంచి గుర్తు.

## ఇవన్నీ సంపూర్ణ ప్రత్యామ్నాయ దృష్టికోణాలుగా ఒకేచోట కలసిపోగలుగుతాయా?

చివరిగా మరికొంత శోధనకు,చర్చలకు మరియు తీర్మానాలకు దారితీసేవిధంగా కొన్ని ప్రశ్నలను ఫ్రేమ్ వర్క్ మనముందు ఉంచుతున్నది. ప్రత్యామ్నాయాల పద్ధతుల మరియు భావనల నెట్వర్కింగ్  ఒక సమగ్ర ప్రత్యామ్నాయాల దృష్టికోణంగా మారాలంటే ఈ విధమైన ప్రక్రియ అతి కీలకమైనదని గుర్తించడమైనది. క్రింద అలాంటి ప్రశ్నలు యథాతథంగా ఇవ్వడం జరిగినది

- ప్రభుత్వం లేదా కార్పోరేట్ బదులుగాకమ్యూనిటీని లేదా సమిష్టితత్వాన్ని (collective) 'అధికారం' (power) యొక్కఆధారంగా /మూల స్థంభం (ఫల్క్రం) గా ఎంత బలంగా నిలబెడుతాము?
- ఎంతవరకు పురాతన పద్దతులు మరియు భావనలు తమ ఔచిత్యాన్ని /స్థానాన్ని ఇప్పటికీ నిలబెట్టుకొనిఉన్నాయి; మత పరమైన లేదా పెట్టుబడిదారులకు ( కార్పోరేట్ శక్తుల) తరచూ తలొగ్గే వీటిని అలాంటి దుర్వినియోగంనుండి ఎలా కాపాడుకోవాలి?
- ఒక్కోసారి బలమైన వాదనల క్రింద మునిగిపోయిన(ఉదా: ఫెమినిస్ట్) దృష్టి కోణాల నుండి ఎలా నేర్చుకోగలము ?
- ప్రస్తుత భారత దేశపు ప్రజలు ముఖ్యంగా అందులోని యువతమంచి ధనాత్మక సందేశాలను పొందే అవసరానికి ఇవి ఏవిధంగా తగినవి?
- ఏవిధంగా ఈ సమస్యలు ఎక్కువ మంది ప్రజలకు (మారని వారికి) కు చేరగలవు, ఇందుకోసం ఏ భాషలు మరియు ఏ రకాలైన సమాచార పద్దతులు ఎక్కువ సామర్థ్యం తో పనిచేయగలవు? ఇచ్చే సందేశాలలో కారణము మరియు భావోద్వేగము రెండింటిని ఎలా సమ్మిళితము చేయగలము?
- ప్రస్తుతమున్న బలమైన వ్యవస్థలలో చిక్కుకుపోయిన వారికోసం, నగరాలలో నివసించే మధ్య తరగతి కుటుంబాలతో కలిపి, ఏ రకమైన పరివర్తనాలు (ట్రాన్సిషన్స్) పనిచేస్తాయి ? దీనితో పాటుగా ఇంతకు మునుపే సుస్థిర జీవన విధానాలను అవలంబిస్తున్న వారు దాన్నిఎలా కొనసాగించేలా చేయాలి మరియు ముందుకు  ఎలా పెంపొందించుకోవాలి?

- మార్పుకు ఎవరు ముఖ్య రాజకీయ ప్రతినిధులుగా(Political agents) ఉంటారు? ప్రస్తుతం బలమైన వ్యవస్థలను నిరోధిస్తున్న ఉద్యమాలతో భాగస్వామ్యం వహించి (engage) ప్రత్యామ్నాయాల భవిష్యత్ లోకి ఎలా దిశానిర్దేశ్యం చేయగలుగుతాము?
- ప్రత్యామ్నాయలకోసం భారత దేశమంతటా చెల్లాచెదురుగా, ముక్కలు ముక్కలుగా చేస్తున్న వివిధ పోరాటాలను ఏ ప్రక్రియలు,కొన్నిదార్శినికతలు మరియు ఉమ్మడి కారణాల ఆధారంగా ఏకతాటి పైకి తీసుకొని రాగాలుగుతాము? రాజకీయ మార్పునకు ఇది ఏ విధంగా ఒక బలమైన కారణం కాగలదు?
- ప్రైవేటు ఆస్తుల సమస్య పైన ఏదైనా ఏకాభిప్రాయం ఉన్నదా?

చివరిగా, సంగం లో పాల్గొన్న భాగస్వాములు వారిని వారే ప్రశ్నించుకొన్నారు: వ్యక్తులుగా లేదా సంస్థలుగా ఈ విలువలను మరియు సూత్రాలను మనమే ఎంత మేరకు పాటిస్తున్నాము?మన సంస్థలు మరియు మన పని కేవలం సంఘీభావము , సరళత్వం మీదనే ఆధారపడి ఉన్నాయా ........లేక మన పనికి ప్రత్యామ్నాయంగా ఆర్థిక ఎంపికలు (ఆప్షన్స్) ఏవైనా ఉన్నాయా?

## ముగింపు

పెద్ద మార్పును తెచ్చే సామర్థ్యంగల రాజకీయ ప్రజల సమూహాన్ని తయారు చేసే ప్రక్రియ అన్నది వికల్ప్ సంగం తన దీర్ఘకాల లక్ష్యాలలో ఒకటిగా కలిగి ఉన్నది. ఆ దిశలో ఈ ప్రక్రియ పయనిస్తున్నదా లేదా అని ఇప్పుడేచెప్పలేము. భారత దేశ భవిష్యత్ కోసం క్షేత్ర స్థాయి (గ్రాస్ రూట్స్) పై దృష్టి పెట్టడము అన్నదిఫ్రేమ్ వర్క్ నిర్వరించిన ప్రత్యామ్నాయాలలో ఒకటి అయి ఉండవచ్చును ; అయితే ఇది స్పష్టమైన రూపం పొందడానికి చర్చలు మరియు మేధోమథనం అవసరమున్నది, దీనితోపాటుగా ప్రతి రంగంలోనూ లేదా పని చేసే క్షేత్రంలో అది 'ప్రజల అజండా' గా చేయాల్సిన కృషి కూడా ఉన్నది. ఒక ఉదాహరణగా వికల్ప్ సంగం - శక్తి రంగంలో ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవడానికి కొన్ని చర్చలు ఈ విధంగా జరిగాయి (http://vikalpsangam.org/static/media/uploads/Resources/bijali_vikalpreport_sb.pdf) భారత దేశంలో ప్రత్యామ్నాయ శక్తి వరనరుల కోసం పౌరులు చేయవలసిన పనుల దిశా నిర్దేశ్యము ('రోడ్ మ్యాప్') ను అభివృద్ధి చేయగలమా, శిలాజ ఇంధనాల పైనే ఆధారపడే బలీయమైన ఆలోచననుండి ప్రభుత్వం దృష్టి మరల్చడానికి, భవిష్యత్ లోఆ విధానాల మార్గాన్ని ప్రభావితం చేయడానికి సహాయపడటము, కీడు చేసే శక్తి వనరులను నిరోధించే విషయమై పౌరులు చేపట్టే స్వయం కృషికి సమగ్రమైన నేపథ్యం అందించడము మరియు పరిశుద్ధ, వికేంద్రీకరించబడిన శక్తి మార్గాలు అన్వేశించడము. ఇదేవిధమైన ప్రక్రియలు ఆహారము, విద్య, యువత,కళలు, నగరాలు ఇంకా సంగాలు ఏర్పాటు చేసుకొన్న వివిధ నేపథ్యాల చుట్టూ జరగవచ్చును. క్రింద నుంచి పైనికి (బాటమ్ అప్) దార్శనికత మరియు అడ్వోకసి అనే విధానంలో సారూప్యత లేక ఒకే రకమైన ఆసక్తి కలిగిన నెట్వర్క్ లు మరియు వేదికలు ( రచయితలూ,విద్యావేత్తలు,శ్రామిక సంఘాలు, పోరాటం తో కూడిన ఉద్యమాలు వంటివి) కలసి"సంగం ల సంగం" ఏర్పాటు కాబడినది.దీని ద్వారా భారతదేశం లోని వివిధ ప్రాంతాలకు, వివిధ రంగాలకు చెందిన ప్రజా ఉద్యమాల శక్తి మరియు దృక్పథాలు కలగలిపే ఒక ప్రయత్నం జరిగినది. అలాంటి కృషి భారతదేశము మరియు ప్రపంచము చేస్తున్న అంధకార ప్రయాణంలో చిరుదివ్వెలు వెలిగించగలవు.

**Content on Back Page**:

మానవుల అవసరాలు మరియు ఆకాంక్షలు నేరవేర్చడంకోసం భూమిని అందులోని జీవజాలాన్ని నాశనం చేయకుండా లేదా మానవత్వాన్ని అర్ధాంతరంగా వదలిపేయకుండానే సాధించే వేలాది ప్రయత్నాలు భారత దేశము మరియు ప్రపంచంలోని ఇతర దేశాలలో జరుగుతూనే ఉన్నాయి. వీటి ఆధారంగాసుస్థిరమైన , సమత్వంతో కూడిన మరియు న్యాయమైన ప్రపంచం దిశగా ప్రయాణం చేసేందుకోసం ఉమ్మడి దృష్టి కోణాలు మరియు దారులు ఉండగలవా?అలాంటి ఫ్రేమ్ వర్క్(చట్రాలు) మరియు భవిష్యత్ ప్రయత్నాలు వారసత్వం మీద ఆధారపడిన ప్రస్తుత ఆలోచనలు, దృష్టి కోణాలు మరియు సంస్కృతుల పై ఎలా నిర్మించగలము?ప్రపంచాన్ని పర్యావరణ పరంగా పూర్తి నష్టం అంచులకు తోసివేసిన, సామాజిక-ఆర్ధిక అసమానతలకు ,నిరాశాల లోతులకు కారణం అవుతున్న ప్రస్తుత బలమైన ఆర్ధిక మరియు రాజకీయ వ్యవస్థలు, మరి వీటి నుండి అలాంటి చట్రాలు ఏ విధంగా వేరుగా ఉండగలవు? సాంప్రదాయ (రైట్ వింగ్) భావజాల విర్జుంభణ మరియు పర్యావరణ నష్టం ద్వారా కలిగిన ఉత్పాతాల వల్ల సామాజిక ఉద్రిక్తతలు మరియు ఘర్షణలు దారుణ స్థితికి చేరుకొన్న ఈ తరుణంలో ఈ చట్రాలు ఆశాకిరణాలను ప్రసరించగలవా?

ఈ పబ్లికేషన్ అలాంటి ప్రక్రియలకు చేరువయ్యే ఆలోచనలను అందిస్తుంది మరియు అందుకు కావలసిన చర్చలు & దార్శనికతను పురిగోల్పే ఉద్దేశ్యాన్ని కలిగి ఉండి, వికల్ప సంగం అనే నిరంతర ప్రక్రియ మీద ఆధారపడి ఉన్నది. ఇది ప్రస్తుతం మన జీవితాలలోని వివిధ కోణాలకు సంబంధించి బలంగా వేళ్ళూనుకున్న అభివృద్ధి నమూనాలు, పాలన పరమైన విషయాలకుప్రత్యామ్నాయాలను వెతికే గ్రూప్ ల నెట్వర్క్ మరియు అలాంటి వ్యక్తులకు చెందిన ఒక వేదిక. ప్రత్యామ్నాయం అంటే ఏమిటి, వివిధ రంగాలు మరియు కార్యక్రమాలలో ఏ విధంగా ఇది సహాయపడుతాయి, అలాంటి ప్రత్యామ్నాయాలలో వ్యక్తీకరింపబడే ముఖ్యవిలువలు ఏవి మరియు అలాంటివి సాధించడానికి ఎంచుకోవలసిన వ్యూహాలు ఏవి అన్న అంశాల పై వివరాలను ఇందులో అందించబడినవి.